


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 2-09-2025 పేజీలు : 12


## రోడ్లన్నీ గుంతలు..

# వాహనాలు గంతులు

**- నిద్ర మత్తులో ఆర్ అండ్ బి అధికారులు**

పర్వతగిరి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి): మండలంలోని పర్వతగిరి నుంచి నెక్కొండ వైపు రోడ్డు విద్యుత్ స్టేషన్ కు సమీపాన గల రహదారి సోమవారం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర, వడ్లకొండ గ్రామంలో సోమవారం క్రాస్ రోడ్డు దగ్గర కల్లెడ గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులన్నీ గుంతలమయమై అధ్వానంగా మారింది. దీంతో వాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారింది. రోడ్డు గుంతల మయమై వాహనదారులకు శాపంగా మారింది. రోడ్డు మధ్య భాగంలో గుంతలు ఏర్పడి నీరు నిండిపవడంతో తెలియని వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లపై గుంతలు ఉండడంతో వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

మిగతా 4లో...

## ఆడబిడ్డల పోరుగడ్డ వరంగల్లో తొలి బతుకమ్మ వేడుకలు

# స్వాగతనీయం

**- రాణిరుద్రమ, సమ్మక్క సారక్క, చాకలి ఐలమ్మ, హాజారే మంగమ్మ వంటి ధీర వనితలొచ్చిన నేల ఓరుగల్లు**

**- నేను, మంత్రి సీతక్క, టూరిజం ఎండీ క్రాంతి ముగ్గురం మహిళమే**

**- వరంగల్‌లో టూరిజం శాఖ తొలి బతుకమ్మ వేడుకను విజయవంతం చేస్తాం**

**- పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

వరంగల్ సిటీ, సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి): ఆడబిడ్డల పోరుగడ్డ వరంగల్ లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు నిర్వహించడం స్వాగతనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ,...

మిగతా 4లో...



## పర్యాటక కేంద్రంగా బుగులోని గుట్టలను

# అభివృద్ధి చేస్తా

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**కోటి 60 లక్షలతో బుగులోని జాతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

మిగతా 11లో...



## అమెరికా వాషింగ్టన్ డీసీలో గ్లోబల్

# మున్నూరు కాపు మహాసభ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ రవిచంద్ర**



వరంగల్ సిటీ, సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రకటించి, మేనిఫెస్టోలో పెట్టి, పలుమార్లు ఊదరగొట్టి, ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో పొందుపర్చకుండా రిజర్వేషన్స్ అమలు సాధ్యం కాదని తెలిసి కూడా ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ మభ్యపెట్టిందని ఆయన మండిపడ్డారు.

మిగతా 5లో...

# అన్నదానం...మహాదానం

**-మానవసేవే మాధవసేవ అన్నం పరబ్రహ్మ స్వరూపం వృథా చేయొద్దు**

**-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు**



**సంగెం,సెప్టెంబర్01(ప్రజాజ్యోతి):**
16వ డివిజన్ ధర్మారంలో శ్రీ మహాగణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా 'ఫ్రెండ్స్ యూత్'ఆధ్వర్యంలో మహాఅన్నవితరణ కార్యక్రమన్ని సోమవారం రోజున బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ..అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని,నలుగురి ఆకలితీర్చేందుకు ప్రతిసారి అన్నదానం చేస్తున్నామని అన్నారు.అన్నదానం వందల మందికి సరిపడేలా భోజనాలు తయారు చేయించి కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా భక్తులకు వడ్డిస్తూ మానవసేవే మాధవసేవ అని,అన్నం పరబ్రహ్మ స్వరూపం వృథా చేయొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు స్థానిక ప్రజలు ధర్మారంలో ఉన్న మహాగణపతుల మండపాల యూత్ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రయ్యపల్లె గ్రామంలో ఘనంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్**

**సంగెం,గీసుగొండ,సెప్టెంబర్01(ప్రజాజ్యోతి):**మండలములోని చంద్రయ్యపల్లె గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ సర్పంచ్ ఆకుల స్రవంతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్ ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చెసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగారం రవీందర్,మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య,వేణు,రవి,బుచ్చయ్య,మాధవ్,దామోదర్,గణేష్,మల్లేష్,ఎండి అంజద్‌పాషా,సూరయ్య,మల్లయ్య,నవీన్,రాజబాబు,మహేష్,మనోజ్,శ్రీకాంత్, భద్రయ్య,శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## ముక్తకంఠంతో సి పి ఎస్ రద్దు చేసి ఒ పి ఎస్ అమలు చేయాలని డిమాండ్

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్1:**కొత్తపల్లి గోరి మండలంలోని జగ్గయ్యపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాఠిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.వారు మాట్లాడుతూ... సెప్టెంబర్ 1వ తేదీ ఉద్యోగ, ఉపాధ్యాయ చరిత్రలోనే చీకటి రోజు అని, 2004 నుంచి కాంట్రీబ్యూటరి పెన్షన్ పథకం ఒక పెనుభూతంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఒంటేరు చంద్రశేఖర్, పి ఆర్ టి యూ టి ఎస్ స్టేట్ అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ పి. వి. గిరిధర కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీ. కుమార స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు చక్రాధర్ రావు, రాజేందర్, శ్రీధర్, కోటిలింగం, శ్రీనివాస్, ప్రతాప్, మరియు మాధవి పాల్గొని నిరసన తెలిపారు.




# పత్తి దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయడం పత్తి రైతులకు మరణ శాసనం

**పత్తి దిగుమతులపై 11% సుంకాలను ఎత్తివేసే నోటిఫికేషన్ రద్దు చేయాలని ఈనెల 3న మండల కేంద్రాల్లో ధర్నాలు**

**పత్తి రైతుల గ్రామసభలు నిర్వహించి నోటిఫికేషన్‌ను రద్దు కోరుతూ తీర్మానాలు**

**ఎస్ కె ఎం జిల్లా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్**



**నర్సంపేట/ప్రజాజ్యోతిః**
పత్తి దిగుమతులపై 11 శాతం సుంకాన్ని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించడం దేశీయ పత్తి రైతులకు తీరని హానికరమని తక్షణమే ఈ నోటిఫికేషన్ ను రద్దుచేసి, పత్తి రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర క్వింటాకు ?10, 075 రూపాయలు ప్రకటించి ఎన్నికల హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా రైతు సంఘాల సంయుక్త సమావేశం వీరగోని శంకరయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ జిల్లా కన్వీనర్లు ఈసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్ జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ మైదం పాణి ఓదెల రాజన్న ఐతమ్ నాగేష్ తదితర రైతు సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా అని ప్రశ్నించారు.గత 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2ం50% స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36% ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో, మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67% వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుడిబండగా మారే విదేశీ పత్తిపై 11% సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 3న అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించి తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని, గ్రామాల్లో పత్తి రైతుల సమావేశాలు నిర్వహించి, తీర్మానాన్ని ఆమోదించి, నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉధృత ఆందోళనలకు రైతు సంఘాలు పూనుకుంటాయని హెచ్చరించారు.

# ఘనంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**

**- పేద ప్రజల ఆశాజ్యోతి ఎమ్మెల్యే రేవూరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో బాగుండాలి**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోళ్లేటి మాదవరెడ్డి**




**సంగెం,సెప్టెంబర్01(ప్రజాజ్యోతి):**
పరకాల శాసనసభ్యులు ప్యానల్ స్పీకర్ రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోళ్ళేటి మాదవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన సంబురాలల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి,బాణాసంచా కాల్చి,స్వీట్స్ పంపిణీ చేసి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ..పేద ప్రజల ఆశాజ్యోతి రేవూరి ప్రకాష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో బాగు%శీ%డాలని అన్నారు.భవిష్యత్ లో మరింత ఉన్నతస్థాయిలో నిలువాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపల్లి రమేష్,మడత కేశవులు,మహిళా అధ్యక్షురాలు సంధ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవిత, మైనార్టీ, బిసి,మండల అధ్యక్షులు మహ్మద్ రహ్మతుల్లా,గోపతి రవి యాదవ్,ఎస్సి సెల్ అధ్యక్షులు గుండేటి రాజు,మండల మహిళా నాయకురాలు మాజీ ఉపసర్పంచ్ బండి రాధిక గౌడ్,సమన్వయ సమితి సభ్యులు కాగితాల జగన్నాద చారి,కిషోర్,ఇండ్ల రవికుమార్,ఆగపాటి రాజు,రామకృష్ణ, వాసం సాంబయ్య(డీలర్),చెవ్వ బాలకృష్ణ,దబ్బేట సారంగం,మండల గ్రామ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కె ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**పర్వతగిరి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీసీ సెల్ నాయకులు, జిల్లా నాయకులు, బీసీలకు 42 % శాతం రిజర్వేషన్ ప్రకటించడంతో బీసీ సోదరులు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణనతోపాటు బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కి శాసనసభ్యులు కి మండల కాంగ్రెస్ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపరు. ఎలక్షన్ ముందు కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట నిలుపుకునే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో ఏదైతే వాగ్దానం చేశారో అదేవిధంగా ముఖ్యమంత్రి బీసీలకు కూడా చట్టసభల్లో సమాన హక్కులు ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని బీసీ సోదరులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనిల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని గతంలో పాలకులు బీసీలను ఓటర్లుగా మాత్రమే చూశారు తప్ప ఒక నాయకునిగా వారు ఏనాడు



చూడలేదని ప్రజా ప్రభుత్వంలో బీసీ సోదరులకు అనేక రకాలుగా రాజకీయ పదవులు గాని ఉద్యోగ అవకాశాలు కానీ కల్పించే దిశగా ప్రజా ప్రతినిధులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గొడుగు బిక్షపతి, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారంపూర్ల చందర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సభ్యులు ఎండి సర్వర్,సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, ముఖ్య నాయక్, సీనియర్ నాయకులు సునీల్ రావు,సురేందర్ రావు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని కృప ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలి

**- కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):** గణనాథుని కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని వేడుకున్నట్లు కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఫిరంగి గడ్డ వద్ద సహారా యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు ఫిరంగి గడ్డ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్టించిన గణేష్ మండపాల వద్ద వేద పండితులు కలకోట గోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజా కార్యక్రమంలో కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టించిన గణేష్ మండపం వద్ద వేద పండితులు దేవేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించిన విఘ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై మరియు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ముగిసేవరకు



అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ పూజ కార్యక్రమంలో ద్రోపతి శ్రీనివాస్ రెడ్డి, లెక్కల వాసుదేవ రెడ్డి, కరిమిల్ల సంపత్ రావు, గణపతి ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు పూజారి రఘు, ఎల్లగౌడ్, జూలూరి రవి, రమేష్, పూజారి రమేష్, నరేష్, సురేష్, గాండ్ల కుమార్, గుండె రవి, నక్క రాజు,చిదిరాల ఎల్లగౌడ్,పూజారి శ్రీనివాస్, జూలూరి శ్యామ్, పొన్నం వేణు,పూజారి సోమయ్య, బక్కతట్ల రాజు యాదవ్, శ్రీనివాస్,నిమ్మాని సోమేశ్వర రావు, తుమ్మల విజయ్, రమేష్, రామకృష్ణ, సాయి, పల్లె శ్రీను, మల్లెపాక అనిల్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

**- జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్- ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 18, హెల్త్ మరియు సానిటేషన్ 08, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 11, టౌన్ ప్లానింగ్ 41, నీటి సరఫరా 01, హార్టికల్చర్ 02 మొత్తం 81 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి , డిఎఫ్ఓ శంకర్ లింగం, సిహెచ్ఓ రమేష్, ఇన్చార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బేషరతుగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

**- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్, కన్వీనర్ ఫణి కుమార్**




**వరంగల్ సిటీ సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి):** పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం నగరంలోని అంబేద్కర్ జంక్షన్ నుండి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్ సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులకు శాపంగా మారిన సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ కొనసాగించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. కన్వీనర్ మణికుమార్ మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కుఅని, సేవ చేస్తానని వచ్చిన పాలకులకు పెన్షన్ వస్తుందని, 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగికి పెన్షన్ లేకపోవడం దురదృష్టకరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా చైర్మన్ ఆకుల రాజేందర్, టీజీవో వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన రావు,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, ట్రెసా జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, కార్యదర్శి సృజన్ ప్రసాద్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగాధర్,టిపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ , టిఆర్టిఎఫ్ అధ్యక్షులు వద్దే కిషన్ పిఆర్టియు కార్యదర్శి నామోజు శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహాధ్యక్షులు లావుడియా హేమానాయక్,, తెలంగాణ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మరాజు,స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుమ్మ వీరయ్య, కార్యదర్శి సదానందం పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమయ్య,పాకాల శేఖర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య,కార్యదర్శి భాను ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు గద్దల రాజు,వంశీధర్ బాబు, ఇంద్రసేనారెడ్డి,బత్తిని రమాదేవి, జిల్లా సహాయ కార్యదర్శులు రజనీకాంత్,రామకృష్ణ, సుభాష్, భాను ప్రకాష్,జిల్లా ప్రచార కార్యదర్శి గణేష్, వరంగల్ పట్టణ శాఖ అధ్యక్షులు శంకేశి రాజేష్, కార్యదర్శి మధుచంద్ర, కార్యవర్గ సభ్యులు సభ్యులు సందీప్, చిరంజీవి, గంగాధర్, నర్సంపేట తాలూకా అధ్యక్షులు కడారి సురేష్ రెడ్డి,కార్యదర్శ హర్షవర్ధన్, వర్ధన్నపేట అధ్యక్షుల దేవేందర్, కార్యదర్శి రవికుమార సంగం యూనిట్ అధ్యక్షులు కిరన్ కుమార్ , నెక్కొండ అధ్యక్షులు శ్యాంసుందర్, రూరల్ యూనిట్ కార్యదర్శి ఆనందరావు పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు నాయక్, వెటర్నరీ ఫోరం అధ్యక్షులు సుమన్ జిత్ర, అగ్రికల్చర్ ఫోరం అధ్యక్షులు నటరాజ్, కార్యదర్శి సునీత, మెడికల్ ఫోరమ్ నాయకులు శ్రీనివాస్ నాగేశ్వర్ రావు, కిషన్ నాయక్, టేస్కా అధ్యక్షులు అనిల్ కార్యదర్శి హనుమంతు, కోఆపరేటివ్ ఫోరం కార్యదర్శి వినోద్, వ్యవసాయ మార్కెట్ ఫోరం నాయకులు ,మురళియాదవ్,వివేక్, ఐసిడిఎస్ ఫోరం అధ్యక్షురాలు రాజేశ్వరి, మరియు వివిధ సంఘాల బాధ్యులు రాష్ట్ర జిల్లా నాయకులు కల్లెపు సదానందం, లక్ష్మారెడ్డి,, శ్రీనివాస్, ఉపేందర్, సుధాకర్, విమల, రజిత, లలిత, తదితరులు పాల్గొన్నారు.

# అలోక్ పాఠశాల గణపతి నిమజ్జనం

**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** మంథని అలోక్ పాఠశాలలో కొలువుదీరిన ఊరేగింపుగా వెళ్లి గోదావరి నదిలో సోమవారం నిమజ్జనం చేశారు. స్కూల్ విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించి గణపతి నిమజ్జనం ఉత్సవంగా నిర్వహించారు. గణపతి విగ్రహాన్ని మంథని పురవీ ధుల్లో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

# గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులకు 30 వేల విరాళం అందించిన హమ్య నాయక్



రాయపర్తి సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి: పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమ వారం గణపతినవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాయపర్తి మండలం,సూర్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని, 11 గణేష్ ఉత్సవ కమిటీలకు ????,?????? విరాళంగా అందించిన తొర్రూరు బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ఈ కార్యక్రమంలో సూర్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బాన్సా నాయక్, మాజీ పి ఎ సి ఎస్ డైరెక్టర్ మానవత్ రవి,మరియు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లన్నీ గుంతలు.. వాహనాలు గంతులు

## - నిద్ర మత్తులో ఆర్ అండ్ బి అధికారులు







పర్వతగిరి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి): మండలంలోని పర్వతగిరి నుంచి నెక్కొండ వైపు రోడ్డు విద్యుత్ స్టేషన్ కు సమీపాన గల రహదారి సోమవారం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర, వడ్లకొండ గ్రామంలో సోమవారం క్రాస్ రోడ్డు దగ్గర కల్లెడ గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులన్నీ గుంతలమయమై అధ్వానంగా మారింది. దీంతో వాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారింది. రోడ్డు గుంతల మయమై వాహనదారులకు శాపంగా మారింది. రోడ్డు మధ్య భాగంలో గుంతలు ఏర్పడి నీరు నిండిపవడంతో తెలియని వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లపై గుంతలు ఉండడంతో వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు, పాలకులు వెంటనే స్పందించి రోడ్డు ప్యాచ్ వర్క్ అయిన పూర్తి చేయాలని, బాగుచేయాలని గ్రామస్తులు, వాహన దారులు వేడుకుంటున్నారు.**ప్రజల భద్రతను పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు:**మండల కేంద్రం నుండి నెక్కొండ, నర్సంపేట కు వెళ్లే రహదారి పై పోలుకమ్మ చెరువు చివర మూల తిరిగే ప్రాంతంలో ఇటీవల పౌర సంబంధాల శాఖకు సంబంధించి బియ్యాన్ని తీసుకెళ్లే డీసీఎం వాహనం ఆర్ అండ్ బి నడిరోడ్డుపై దిగబడి, మరుసటి రోజు మరొక ప్రైవేటు వాహనాన్ని సహాయం చేసుకుని తీసుకెళ్లిన విషయం విదితమే. ఈ రోడ్డుపై నిత్యం వెళ్లే రైతులు ఎవరికీ ప్రమాదం జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఒక కొమ్మను నాటడం వలన పగలు ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు తప్పుతున్నాయి. రాత్రి వేళలో ప్రయాణించే వాహనదారులకు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనిపై ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని రైతులు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# అరుదైన శస్త్రచికిత్సతో పేషెంట్ చెయ్యి కాపాడిన వైద్య నిపుణులు

## - వరంగల్ మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం చేసిన వైద్యులు




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి): మెడికవర్ హాస్పిటల్ వరంగల్లో అత్యవసర శస్త్రచికిత్స ద్వారా వైద్యులు ఒక పేషెంట్ చెయ్యిని విజయవంతంగా కాపాడారు. వివరాలలోకెళితే తిరుపతి అనే వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్కి గురై ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇంటికి చేరిన రోజే అతనికి కుడి చేయిలో విపరీతమైన నొప్పి రావడంతో లోకల్ డాక్టర్ సంప్రదించారు. డాక్టర్ పరీక్షించి, రక్త ప్రసరణ ఆగిపోవడం గమనించారు. వెంటనే వారు మెడికవర్ హాస్పిటల్ చేరుకున్న వెంటనే, డాక్టర్లు డాక్టర్ రవి కిరణ్ కన్సల్టెంట్ కార్డియోథరాసిక్ వ్యాస్కులర్ సర్జన్ మరియు డాక్టర్ ప్రియాంక కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ అత్యవసరంగా పరీక్షలు చేసి కుడి చేయి రక్తనాళాల్లో తీవ్రమైన త్రామ్ బాయ్సిస్ ఏర్పడినట్లు గుర్తించారు. వెంటనే ఆర్టియల్ ట్రామ్బెక్టమి శస్త్రచికిత్స చేసి రక్తగడ్డలను తొలగించి రక్తప్రసరణను పునరుద్దరించారు. సమయానికి చికిత్స అందించడంతో పేషెంట్ చేయి కాపాడగలిగారు. ఈ సమయంలో పేషెంట్కి కుడి కన్నులో చూపు మందగించడం కూడా గమనించబడింది. కంటి వైద్యులు చేసిన టెస్టుల్లో కంటి నరానికి సంబంధించిన రక్తనాళాల్లో కూడా రక్తగడ్డలు ఉన్నట్లు తేలింది. తదుపరి పరీక్షల్లో, ఆయన బ్రెయిన్ స్ట్రోక్ మరియు బహుళ రక్తగడ్డల సమస్యకు కారణం యాంటిఫాస్ఫోలిపిడ్ సిండ్రోమ్ (ఏపిఎల్) అనే వ్యాధి అని గుర్తించారు. ఈ వ్యాధి వల్ల రక్తం సులభంగా గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీని కోసం కూడా తగిన చికిత్స ప్రారంభించారు. చికిత్స అందించి పేషంట్ తతిరుపతి వ్యాధి నివారణకు కృషి చేసిన డాక్టర్లకు సందర్భంగా పేషంటు బంధువులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆడబిడ్డల పోరు గడ్డ వరంగల్లో తొలి బతుకమ్మ వేడుకలు స్వాగతనీయం

**రాణిరుద్రమ, సమ్మక్క సారక్క, చాకలి ఐలమ్మ,**

**హజారే మంగమ్మ వంటి ధీర వనితలొచ్చిన నేల ఓరుగల్లు**

- **నేను, మంత్రి సీతక్క, టూరిజం ఎండీ క్రాంతి ముగ్గురం మహిళలమే**
- **వరంగల్లో టూరిజం శాఖ తొలి బతుకమ్మ వేడుకను విజయవంతం చేస్తాం**
- **పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



వరంగల్ సిటీ, సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి): ఆడబిడ్డల పోరుగడ్డ వరంగల్ లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు నిర్వహించడం స్వాగతనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీర వనితలు వచ్చిన నేల ఓరుగల్లు అని ఆమె పేర్కొన్నారు. అటువంటి వరంగల్ జిల్లాలో టూరిజం శాఖ నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను మొదటిసారిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయమని చెప్పారు. సోమవారం తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, టూరిజం కార్పొరేషన్ ఎండీ వల్లూరి క్రాంతి, సాంస్కృతిక విభాగం సంచాలకులు మామిడి హరికృష్ణ, బతుకమ్మ పండుగ నిర్వాహకురాలు దిల్లీశ్వరి పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. పూలతో దేవున్ని కొలిచే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేకత అని చెప్పుకొచ్చారు. బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదని, ఇది తెలంగాణ ఆత్మగౌరవ వేడుక అని సురేఖ వివరించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే, సమాజాన్ని, కుటుంబాలను కలిపే పండుగ అని చెప్పారు. ప్రకృతి, పర్యావరణం, పూలతో మన బంధాన్ని ప్రతిబింబించేలా సంబరాలు చేస్తామన్నారు. ప్రతి తెలంగాణవాసి గుండెల్లో పూల పరిమళంలా నిలిచేలా ఉత్సవం చేస్తామన్నారు. మహిళలకు అత్యంత ప్రత్యేకమైన ఈ పండుగలో, ఎంగిలి పూలతో ప్రారంభించి తొమ్మిది రోజులు తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చి ఘనంగా జరుపుకుంటారన్నారు. బాధలను మరిచి, బంధువులతో కలిసి పాటలు పాడుతూ, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా సాగే పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

# ఈనెల 10న మండల స్థాయి క్రీడా పోటీలు

మహాముత్తారం,సెప్టెంబర్ 1. ప్రజాజ్యోతి:




మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి అధ్యక్షతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల సమన్వయ సమావేశం సోమవారం మహాముత్తారం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈసమావేశంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 10న నిర్వహించటానికి నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మహాముత్తారం,ములుగుపల్లి,మీనాజీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మహాముత్తారం మండల కన్వీనర్ జ్యోతి మరియు మండలంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు వెంకటేష్,జితేందర్,తిరుపతి,భారతిలు పాల్గొన్నారు.

# అమెరికా వాషింగ్టన్ డీసీలో గ్లోబల్ మున్నూరు కాపు మహాసభ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ రవిచంద్ర**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రకటించి, మేనిఫెస్టోలో పెట్టి, పలుమార్లు ఊదరగొట్టి, ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు వద్దిరాజు రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో పొందుపర్చకుండా రిజర్వేషన్స్ అమలు సాధ్యం కాదని తెలిసి కూడా ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ మభ్యపెట్టిందని ఆయన మండిపడ్డారు. గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన అమెరికాలోని లీస్ బర్గ్ వద్ద మహాసభ (కన్వెన్షన్) ఏర్పాటైంది. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ సభకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం రాత్రి (ఇండియా లో సోమవారం ఉదయం) మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ మున్నూరు కాపుల జనాభాను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి చూపడమే కాక మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మన మున్నూరుకాపు ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ ను వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులం సమాజానికి పెద్ద దిక్కుగా ఉంటూ కాపు కాసే వారమని, రైతు బిడ్డలమని, పదిమందికి అన్నం పెట్టే అన్నదాతలమన్నారు. మనం ఇటువంటి మంచి సభల ద్వారా మరింత సంఘటితమవుతూ ఇతర బీసీ కులాల వారితో స్నేహంగా ఉంటూ రాజ్యాధికారం వైపు పయనిద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ విషయంలో మనం పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, 2019లో ఆయన పార్టీ ఓకే ఒక్క సీటు గెలిచినా కూడా నిరాశ చెందకుండా ముందుకు సాగుతూ 2024లో పోటీ చేసిన అన్ని సీట్లను జనసేన గెల్చుకున్నదన్నారు. విదేశాలలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు గత ఎన్నికల సందర్భంగా తమ తమ స్వస్థలాలకు వెళ్లి ప్రచారంలో చురుకైన పాత్ర పోషించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అదేవిధంగా మన తెలంగాణ బిడ్డలు వీలు చూసుకుని స్వగ్రామాలను సందర్శిస్తూ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనాలని, ఆసక్తి ఉన్న వాళ్లు ఎన్నికల్లో పోటీ చేయాలని ఎంపీ వద్దిరాజు దిశానిర్దేశం చేశారు. మున్నూరుకాపులం ఆర్థికంగా ఎదిగేందుకు తమ పిల్లలను బాగా చదివించాలని, గుజారాతీలను ఆదర్శంగా తీసుకుని వ్యాపారవేత్తలుగా ఎదగాలని సలహానిచ్చారు. తాను 30 ఏండ్ల కిందట గాయత్రి గ్రానైట్స్ కంపెనీ స్థాపించి కష్టపడుతూ అంచెలంచెలుగా ఎదిగి 2వేల మందికి ఉద్యోగాలిచ్చానని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఢిల్లీలోని జాతీయ పోలీస్ మెమోరియంలో నెలకొల్పిన 370 టన్నుల మ్యాన్యుమెంట్, కర్తవ్యపథ్ లో ప్రతిష్ఠించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు బ్లాక్ గ్రానైట్ అందించానన్నారు. మాజీ మంత్రి కే.టీ.రామారావు ఐటీ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని, 3 నెలల కిందట డల్లాస్ నగరంలో బీఆర్ఎస్ సభ జరిగినప్పుడు ఆయనపై అభిమానంతో వేలాది మంది యువకులు హాజరైన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. అమెరికాకు వచ్చే,వచ్చిన యువతకు తలెత్తే ఇబ్బందులను పరిష్కరిస్తూ కొండంత అండగా నిలవాలని గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్,ఆప్తా, నాట్స్, ఆటా సభ్యులను ఎంపీ రవిచంద్ర కోరారు. మ్మిగ్రేషన్,వీసా విషయాలలో, చిరు వ్యాపారులు, పేద విద్యార్థులకు ఇక్కడ స్థిరపడిన మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఇక్కడి ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగాలు రాక, కోల్పోయిన వారికి ఆశ్రయం కల్పించేందుకు వాషింగ్టన్, చికాగో, న్యూయార్క్, న్యూజెర్సీ, లాస్ ఏంజిల్స్ వంటి నగరాల శివార్లలో భూములు కొని భవనాలు కట్టాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సూచించారు. విదేశాలలో ఇబ్బందులకు గురైన తెలంగాణ బిడ్డలకు తనతో పాటు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు. దేశమంతా కూడా ఇప్పుడు బీసీ వాదం బలంగా వినిపిస్తున్నదని, మున్నూరుకాపులం ఎవరి కంటే కూడా తక్కువ కాదని, ఇతరులను కించపర్చకుండా కలుపుకుంటూపోతూ నాయకత్వం వహించాల్సి ఉందన్నారు. మున్నూరుకాపులతో పాటు బీసీలను మరింత చైతన్య పర్చేందుకు, సంఘటితం చేసేందుకు ఈ మహాసభను ఏర్పాటు చేసిన రజనీకాంత్, వెంకట్ వారి మిత్ర బృందాన్ని ఎంపీ వద్దిరాజు అభినందించారు. అమెరికాలోనే కాకుండా ఇతర దేశాలలో స్థిరపడిన మీరంతా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇండియా మొత్తానికి ఉపయోగపడాలని, బహుజనుల అభ్యున్నతి కోసం సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు. బతుకమ్మ,దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది పండుగలను మరిపించే విధంగా ఉల్లాసభరిత వాతావరణంలో ఈ మహాసభ జరిగిందని, రుచికరమైన మన తెలంగాణ వంటకాలతో కడుపునిండా భోజనం చేశామన్నారు. ఈ సందర్భంగా మహాసభ నిర్వాహకులు ఎంపీ రవిచంద్రను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను ప్రదానం చేశారు. అంతర్జాతీయ షూటింగ్ పోటీలలో ప్రతిభాపాటవాలు చాటుతూ సిల్వల్ మెడల్స్ గెల్చుకున్న పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి, జ్ఞాపికను ప్రదానం చేశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన ఈ మహాసభలో ఇండియాలోని పలు రాష్ట్రాలు, అమెరికా, కెనడా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, ఖతర్ తదితర దేశాలలో నివసిస్తున్న వందలాది పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్, సుంకర బాలకిషన్, చల్లా హరిశంకర్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కొండా దేవయ్య, ప్రముఖ ఇంద్రజాలకులు సామల వేణు, చల్లా స్వరూపరాణి, మిరియాల రాఘవరావు, డాక్టర్ శివప్రసాద్, రాజలింగోళ్ల శృంగాద్రి కుమార్, గంగవ్వ, జయశ్రీ, తదితర ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. ఈ మహాసభ సందర్భంగా వేసిన రంగురంగుల ముగ్గులు (రంగవల్లులు)అందరిని ఆకర్షించాయి. ఏర్పాటు చేసిన సింగీత విభావరి, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి.

# ఆరవ రోజు గణనాథునికి ఘనంగా పూజలు

**అన్నదానం చేసిన కుంచాల దుర్గారావు, గారపాటి బాబురావు దంపతులు**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 1:**భూపాలపల్లి పట్టణంలోని జి.ఎం.ఆర్ నందనం వెంచర్ లోనిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా ఆరవ రోజును పురస్కరించుకొని గణనాథానికి, ఘనంగా పూజ నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో దంపతులతో పాటు, భక్తులు హాజరై విశేష పూజలు చేసి స్వామి వారి యొక్క తీర్థప్రసాధారణ స్వీకరించారు. అనంతరం కుంచాల మణి దుర్గారావు ,గారపాటి సుజాత బాబురావు, గారపాటి సుప్రజ రవి చందు దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ వెంచర్ అభివృద్ధి కమిటీ సభ్యులు ,ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే సాయంకాలం పూజ అనంతరం మహిళలు 108 దీపాల తో జ్యోతులు వెలిగించారు.

# దామెరుప్పుల రాజేష్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సంగెం,సెప్టెంబర్01(ప్రజాజ్యోతి):** మండలంలోని ముమ్మిడివరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామంలో ప్రభుత్వ భూమి లేనందున అదే గ్రామానికి చెందిన దామెరుప్పుల రాజేష్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి తమ స్వంత భూమిని మనస్ఫూర్తిగా విరాళం ఇవ్వడం జరిగింది.విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో స్వంత ఊరుకు తనవంతుగా ఏదైనా చేయాలని సంకల్పించి గొప్ప మనసుతో రెండున్నర గుంటల భూమిని తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో కీ.శే.దామెరుప్పుల సారయ్య-ఊర్మిళ పేర్లతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి విరాళంగా ఇచ్చినందుకు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కమిటి ఎన్నిక.

**అధ్యక్షులు గోక సదానందం**

**ప్రధాన కార్యదర్శి రొడ్డ సురేష్**

**మహాముత్తారం,సెప్టెంబర్ 1. ప్రజాజ్యోతిః** జయశంకర్ భూపాలపల్లి జిల్లా



మహాముత్తారం మండల కేంద్రంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర డాకు నాయక్ ఆద్వర్యంలో సోమవారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య సలహాదారుగా అజ్మీర డాకునాయక్,అధ్యక్షులుగా గోక సదానందం,ప్రధాన కార్యదర్శిగా రొడ్డ సురేష్, ఉపాధ్యక్షులుగా తోట కృష్ణ, గంధం రాజేష్, కార్యదర్శిగా చిడెం రవీందర్, కోశాధికారిగా పంతకాని సూర్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు గోక సదానందం మాట్లాడుతూ.. మండలంలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల నివేషన స్థలాలతో పాటు ఇండ్ల మంజూరి కోసం పాటుపడతానని అన్నారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ సేవా దళ్ మండల అధ్యక్షునిగా 'గోవిందు రవికుమార్'

**దామెర, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ సేవా దళ్ మండల



అధ్యక్షునిగా 'గోవిందు రవికుమార్' ను ఎన్నుకున్నారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్, ఐదు జిల్లాల కాంగ్రెస్ సేవా దళ్ ఇంచార్జి సుంకరి శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గోవిందు రవికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఐదు జిల్లాల కాంగెస్ సేవాదళ్ ఇన్ఛజ్జి, సుంకరిశ్రీని వాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో దామెర మండలకాంగ్రెస్ సేవా దళ్ అధ్యక్షునిగా నియమించి నందుకు కాంగ్రెస్ పార్టికి సేవలు అందిస్తానని హామీ ఇచ్చాడు.

# వినాయక క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్01:** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ధర్మారావుపేట గ్రామ వినాయక క్రికెట్ క్లబ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం యూత్ సభ్యులు మాట్లాడుతూ. హిందువుల తొలి పండుగ వినాయక చవితి అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న సర్వశక్తి సంపన్నుడైన పార్వతి దేవి ముద్దుల పుత్రుడు మహా గణపతయ్య అనీ హిందువుల తొలి పండుగ వినాయక చవితి అని .ఏ కార్యక్రమం చేపట్టిన తొలి పూజ గణేశుడుకే అని దేవతల ఆశీర్వాదాలు లభిస్తాయని కోరికలు తీరుతాయని. నవరాత్రులు పూజించుకోవడం మాకు ఆనందంగా ఉంది అన్నారు. అలాగే గ్రామ నలుమూలల నుంచి భక్తులు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం గా చేశారని



అని గ్రామ పెద్దలకు ప్రజలకు వినాయక క్రికెట్ క్లబ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# డాక్టర్.వెంకటనారాయణ సేవలు చిరస్మరణీయం

**- ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు**

**పరకాల, సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):** పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె. విజయ భాస్కర్ సహాయ సంచాలకులు పరకాల జిల్లా పశు వైద్యాధికారిగా పదోన్నతిపై పెద్దపల్లి జిల్లాకు వెళ్ళిన సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మొదలు మండల స్థాయి అధికారులు అందరూ మాట్లాడుతూ డాక్టర్ వెంకటనారాయణ బదిలీ బాధాకరం కానీ పదోన్నతి పై వెళ్లడం సంతోషదాయకం అని వారు పని చేసిన 6 మాసాలలో మండలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చాకచక్యంగా పరిపాలన సాగించారని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కె విజయ భాస్కర్ మాట్లాడుతూ పరకాల మండలంలో పంచాయతీ రాజ్ శాఖలో సుదీర్ఘ అనుభవం కలిగిన టీం లీడర్ యంపిడీఓ పెద్ది ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారని తనకు ప్రత్యేక అధికారిగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేశారని ప్రశంసించారు.అనంతరం ఆయనను యంపిడీఓ, కార్యాలయ, ఈజియస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శాలువా



మెమెంటో మరియు పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నడికుడ మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం, పశు సంవర్ధక శాఖ అసోషియేషన్ ప్రతినిధులు కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వెంకట లక్ష్మణ్, కార్యదర్శులు సుమలత, రిజ్వానా, శ్రీనివాస్, ప్రవీణ్, కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత, కుసుమ, ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ప్రత్యేక పూజలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్01:** కాకతీయ కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సోమవారం ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇరిగేషన్ ఈఈగా పూర్తిస్థాయి పదోన్నతి పొందిన ఆయన మొదట స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాగరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమం నిర్వహించి శాలువా



పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం

**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట** మండల కేంద్రంలోని బొమ్మకూరు గ్రామంలో స్ఫూర్తి ఫిష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు. గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ మధు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ సాయి కరుణాకర్ అనిల్ ఆదర్శ్ రాజేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జన నేతకు జన్మదిన శుభాకాంక్షలు

## కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు





**పరకాల, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి):** పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, జననేత శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం రోజున పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్ స్టాండ్ కూడలి లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బస్టాండ్ కూడలి, స్థానిక జ్యోతి వికలాంగుల అనాధ ఆశ్రమంలో , ప్రభుత్వ దావఖానాలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సేవదలు జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చిన్నాల గోనద్ ఎండి రంజాన్ అలీ ఒంటేరు రామ్మూర్తి సారయ్య మాజీ కౌన్సిలర్లు నల్లల అనిల్, పసుల రమేష్, బండి సదానందం, పంచగిరి జయమ్మ, రాజు, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, మెరుగు శ్రీశైలం, ఒంటేరు రామ్మూర్తి, ఈర్ల చిన్ని పట్టణ కమిటీ సభ్యులు వేణు, ఒంటేరు శ్రవణ్, దార్న వేణుగోపాల్, దుబాసి వెంకటస్వామి, పసుల విజయ మాజీ జెడ్పిటిసి వాడి కల్పన దేవి ప్రతాప్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రోజులు దగ్గర పడ్డాయి

**-చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని, ఆ పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టే రోజులు దగ్గరపడ్డాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఆత్మకూర్,దామెర మరియు గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన గ్రామ పార్టీ సమావేశాలపై గ్రామాల వారీగా వారు సమీక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టిన ఎవ్వరినీ వదలబోమని అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్‌కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో ముందుకుసాగి విజయకేతనం ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామాల్లో అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్,దామెర,గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు




**పరకాల, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి):** పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా పరకాల క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. ఈ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష



**కాళేశ్వరం, సెప్టెంబర్ 1.(ప్రజాజ్యోతి):** కాళేశ్వరం లోని గోదావరి నదిలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై మండల స్థాయి అధికారులతోకాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో కాటారం డిఎస్పి సూర్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాళేశ్వరం లోని గోదావరి నదిలో గణపతులను నిమర్జనం చేయడానికి వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో ముందస్తుగా పలు శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జనం కోసం వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకొని బందోబస్తు ఏర్పాటు చేయాలని డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. అంతర్ రాష్ట్ర వంతెనపై గణపతులను నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సమీక్షా సమావేశంలో మహాదేవపూర్ తహసీల్దార్ రామారావు, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి. పలు శాఖ ల కు చెందిన అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళ గణపేశ్వరుడికి కరెన్సీ మాలల అలంకరణ

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్01:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గణపేశ్వరునికి వినాయక చవితి నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని నూతన కరెన్సీ మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక నవరాత్రులను పురస్కరించుకొని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కరెన్సీ మాలలతో అలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తుంది. గణపతి నవరాత్రుల తో పాటు సోమవారం పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కరెన్సీ మాలలతో అలంకరించిన గణపేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# కార్యకర్తలకు అండగా ఉంటా..మాజీ ఎమ్మెల్యే చల్లా





**పరకాల, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి):** నడికుడ మండలంలోని కంటాత్మకూరు, ధర్మారం, ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాల్లో వివిధ కారణాలతో మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు చింతిరెడ్డి వెంకట్రా%శీ%రెడ్డి, దూలం రమేష్, బందెల కాంతలక్ష్మి, వేల్పుల శృతి కుటుంబాలను సోమవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి పరామర్శించారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం గణపురం మండల నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా మొగులోజు హయగ్రీవ చారి నియామకం**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్01:** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం గణపురం నూతన మండల కమిటీని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు, రంగాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు చిలుమోజు రాజు చారి, జిల్లా కార్యదర్శి చీర్లవంచ రమేష్ చారి ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణపురం మండల నూతన అధ్యక్షుడిగా మొగులోజు హయగ్రీవ చారి (చెల్పూర్),ఉపాధ్యక్షులుగా శిలవంతుల సాయి కృష్ణ (గణపురం),అట్కా పురం భీష్మ చారి (బస్వ రాజు పల్లి), వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆకునూరి భాస్కర్ చారి( వెంకటేశ్వర్ల పల్లి),ప్రధాన కార్యదర్శిగా ఆకునూరి వీరాచారి, కార్యదర్శి గా బాలాజీ నవీన్ చారి (గణపురం), కోశాధికారి గా బండ్ల చంద్రమౌళి చారి ( మైలారం) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# పూర్వ విద్యార్థిని అశ్విని జ్ఞాపకార్థం అన్నదానం

**-మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులు**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్01:** మోడల్ పాఠశాల పూర్వ విద్యార్థిని కట్కూరి అశ్విని జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ రాధిక దంపతులు సోమవారం మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిద నేని అశోక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, పింగిలి సాధన్ రెడ్డి సుంకరి సుధాకర్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఒరుగంటి కృష్ణ గౌడ్ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి ఓదాకర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# గణపురం తహసీల్దార్ ను సన్మానించిన

**ధర్మసామాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్01:** గణపురం మండల తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి గారు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్ కు ఎంపికైనందున ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ఉత్తమ సేవలు అందించి తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారు ఇందుకు సహకరించిన సహా ఉద్యోగులందరినీ ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కొనియాడారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉద్యోగ ధర్మానికి కట్టుబడి పని చేసే వారి పట్ల ధర్మ సమాజ్ పార్టీ గౌరవాన్ని కలిగి ఉంటుందని అదే స్ఫూర్తితో మండల ప్రజలందరికీ మరింత సేవ చేయాలని కోరుకోవడం జరిగింది.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**ఆత్మకూరు, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**
ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన పరికి రాజయ్య, ఎంబటి వీరక్క, మేక బుచ్చమ్మ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బీరం కొమురారెడ్డి ని పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులున్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన ఇ.వి. శ్రీనివాస్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి):** కాజీపేట డిజిల్ కాలనీ లో ఏర్పాటు చేసిన 32 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని సోమవారం సాయంత్రం టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఇ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు సుఖశాంతులు, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ రావు, నగేష్, రవి, వంశీ , రాజు , ఆకాష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలి

**- జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ డిమాండ్**




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):**
అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సమావేశం సెప్టెంబర్ 03న హైదరాబాద్ లోని తెలంగాణ హై కోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ హాల్ లో నిర్వహించనున్నారు. దానికి సంబందించిన నో ఎలక్షన్స్ నో జస్టిస్ అనే వాల్ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ పొన్నం అశోక్ గౌడ్ ఆదేశానుసారం సోమవారం వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హల్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా న్యాయవాదుల దాడులను అరికట్టాలని, అడ్వకేట్స్ రక్షణ చట్టంకు కృషి చేయాలనీ, న్యాయవాదుల హక్కులను కాపాడాలని, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరుతూ హైదరాబాద్ లో సెప్టెంబర్ 3న తలపెట్టిన సమావేశంను న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలనీ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు నిమ్మాని శేఖర్ రావు, ముదసిర్ అహ్మద్ కయుమ్, గునిగంటి శ్రీనివాస్, ఎలకుర్తి ఆనంద్ మోహన్, రంజిత్ గౌడ్, జిల్లా న్యాయవాదులు గన్ను హరి హర కుమార్, శ్రీనాథ్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్01:**
గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన మారేపల్లి మహేందర్ రెడ్డిని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ పల్లెబోయిన సదయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.


## బహుజనులు పథకాలకు బానిసలు కాదు, ప్రభుత్వాల నిర్మాతలు: అఖిల్



**దేవరుప్పుల, సెప్టెంబర్ 01, (ప్రజాజ్యోతి)–**
బహుజనులు పథకాలకు బానిసలు కాదు, ప్రభుత్వాల నిర్మాతలు అని బీఎస్పీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్ అన్నారు. దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ స్థాయిలో బలోపేతం అయ్యేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు వారు వివరించారు. బహుజనులు అభివృద్ధి చెందాలంటే బహుజన రాజ్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలు 90%ఉన్న బహుజన వర్గాలను ఓటు బ్యాంకులుగానే వాడుకుంటు సవితి ప్రేమను చూపిస్తున్నారని, బహుజన వర్గాల పై నేటి రాజకీయ పార్టీలకు చిత్త శుద్ధి ఉంటే 90% ఉన్న మా వర్గాలకు మీరు రిజర్వేషన్ల పేరిట కాలయాపన దేనికి మా జనాభా ఎంతో మా వాట అంతే ఇవ్వాలన్నారు. రాజకీయ క్రీడలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు బలికావద్దని, బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే పేద ప్రజలకు బహుజన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతుందని తెలియజేశారు.దేవరుప్పుల పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు చింత గణేష్, మండల అధ్యక్షుడు ఎడవెల్లి రాము,, మబ్బు ఉదయ్, రాపాక శ్రీశైలం, మహాజనగళం సురేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి కి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**యూత్ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలలో 20% సీట్లు కేటాయించాలని వినతి**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**
పరకాల అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మరియు వివిధ స్థాయి కమిటీ సభ్యులతో కలిసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు 100కు పైగా జరుపుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్ లో 20 శాతం సీట్లు కేటాయించాలని కోరారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్ దిలీప్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ కమిటీ బృందంతో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కు 20 శాతం సీట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న అమలు చేస్తామని అన్నారు. యువతతోనే కాంగ్రెస్ పార్టీకి, దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు. యువత కష్టపడి పనిచేయాలని అలాగే ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ వ్యతిరేక ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మంద శ్యామ్, సింగారపు రాజేష్, ఉపాధ్యక్షులు మేకల అనిల్,అచ్చ వర్ష, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, ఆత్మకూర్ అధ్యక్షుడు తనుగుల సందీప్, దామెర అధ్యక్షుడు నల్ల సుధాకర్, నడికూడా అధ్యక్షుడు కుమారస్వామి, పరకాల అధ్యక్షుడు కృష్ణకాంత్, మండల ఉపాధ్యక్షులు మండల నరేష్, రాఘవ, వెంకటేష్, రేగుల రాజు, వెంకటేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెప్పాడు రెడ్డి సంఘం అధ్యక్షునిగా 'బీరం రాజిరెడ్డి





**ఆత్మకూరు, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**
గూడెప్పాడు రెడ్డి సంఘం అధ్యక్షునిగా 'బీరం రాజిరెడ్డి' ఎన్నికయ్యాడు. గ్రామంలో 110 సభ్యత్వాలు ఉండగా వీరికి సోమవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 80 ఓట్లు పోలైనవి. 61 ఓట్లు బీరం రాజిరెడ్డి (ఐకే )కి, 19 ఓట్లు కృష్ణారెడ్డి కి పోలైనవి. ఎన్నికలు అధ్యక్ష పదవికి మాత్రమే జరిగినవి. ఈ ఎన్నికల్లో బీరం రాజిరెడ్డి ఎన్నికయ్యడు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఉపాధ్యక్షునిగా కీసరి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఒరుగంటి కర్ణాకర్ రెడ్డి ని నియమించారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలి

**- జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ డిమాండ్**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):** అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సమావేశం సెప్టెంబర్ 03న హైదరాబాద్ లోని తెలంగాణ హై కోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ హాల్ లో నిర్వహించనున్నారు. దానికి సంబందించిన నో ఎలక్షన్స్ నో జస్టిస్ అనే వాల్ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వినర్ పొన్నం అశోక్ గౌడ్ ఆదేశానుసారం సోమవారం వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా న్యాయవాదుల దాడులను అరికట్టాలని, అడ్వకేట్స్ రక్షణ చట్టంకు కృషి చేయాలనీ, న్యాయవాదుల హక్కులను కాపాడాలని, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరుతూ హైదరాబాద్ లో




సెప్టెంబర్ 3న తలపెట్టిన సమావేశంను న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలనీ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు నిమ్మాని శేఖర్ రావు, ముదసిర్ అహ్మద్ కయుమ్, గునిగంటి శ్రీనివాస్, ఎలకుర్తి ఆనంద్ మోహన్, రంజిత్ గౌడ్, జిల్లా న్యాయవాదులు గన్ను హరి హర కుమార్, శ్రీనాథ్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సామాజిక వర్గానికి వైన్ షాప్ టెండర్లలో 25%శాతం కేటాయించాలి

**చింత కింది కుమారస్వామి.**

**నల్లబెల్లి సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి ):** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం గౌడ సామాజిక వర్గానికి వైన్ షాప్ టెండర్లలో 25% కేటాయించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్కు భిన్నంగా మళ్ళీ కేసీఆర్ ఇచ్చినట్టే 15% వైన్ షాపులు మాత్రమే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం బీసీలను మోసం చేయడమే అవుతుందని అందులో పేర్కొన్నారు రాష్ట్రంలో మొత్తం 2620 వైన్ షాపులు ఉండగా 25% గౌడ సామాజిక వర్గానికి కేటాయిస్తే 65 వైన్ షాపులు వస్తాయన్నారు 585 మండలాలకు గాను మండలానికి ఒకటి గౌడ సామాజిక వర్గానికి కేటాయించి మిగతా వైన్ షాపులను అర్బన్ ఏరియాలో కేటాయించాలని ఆ మెమోరాండంలో పేర్కొనడం జరిగింది. గౌడ సామాజిక వర్గం బీసీ డిక్లరేషన్ ప్రకారం 25% శాతం వైన్ షాపులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం మీద కాంగ్రెస్ పార్టీ మీద ఒత్తిడి పెంచడం వలన ఆయా మండలాల్లోని గౌడ కులస్తులకు




లబ్ధి చేకూరుతుంది వ్యక్తిగత స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి తమ జాతి ప్రయోజనాలకోసం మిగతా బీసీ సోదరులను కలుపుకొని గౌడ సామాజిక వర్గం ముందడుగు వేయవలసిన అవసరముందని పేర్కొన్నారు.

# ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తులు పరిష్కరిస్తాం

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడి**



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు (రెవెన్యూ) బెన్షా లోమ్,( స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలసి ప్రజావాణి నిర్వహించి ప్రజల వద్ద నుండి కలెక్టర్ (69)దరఖాస్తులు స్వీకరించారు. అందులో ధరఖాస్తులు ఈ విధంగా ఉన్నాయి. నర్మెట్ట మండలం నర్మెట్ట గ్రామానికి చెందిన 14 సంవత్సరాలు గల దేవర దృవిత్ రెడ్డి తన దరఖాస్తు అందిస్తూ తన తల్లి చనిపోయిందని, తండ్రి పట్టించుకోవడం లేదని తనకు చదువుకునేందుకు సోషల్ వెల్ఫేర్ గురుకులంలో సీటు ఇప్పించగలరని విజ్ఞప్తి చేశారు. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన మిదవక సునీత తాను కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నానని ఉండేందుకు ఇల్లు కూడా లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నీడ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామానికి చెందిన జస్విక తండ్రి యాదగిరి తాను ఆత్మకూరు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నానని పాలకుర్తి లో గాని, నర్మట లో గాని గురుకులంలో సీటు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జనగామ మున్సిపల్ పరిధికి చెందిన సంఘ వెంకటేష్ తన దరఖాస్తు అందిస్తూ తనకు ఇంటి చుట్టూ నీరు నిలుస్తున్నందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను పరిష్కరించాల్సిందిగా దరఖాస్తు అందించారు. తరిగొప్పుల మండలంలోని అక్క రాజు పల్లి గ్రామానికి చెందిన పుష్ప భర్త కృష్ణయ్య తన దరఖాస్తు అందిస్తూ భర్త చనిపోయారని నలుగురు కుమార్తెలతో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని కూలి పనులపై జీవిస్తున్నందున తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే లో జనగామ స్టేషన్గన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏ.వో శ్రీకాంత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణికి 50 ఫిర్యాదులు**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 50 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీ దారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో 50 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహనిర్మాణ శాఖకు 09,భూ సమస్యలు 08,ఉపాధి కల్పనకు 05, పెన్షన్ 05,ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తులు స్వీకరించారు. వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గోదావరి పరివాహక మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం,కన్నాయిగూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల అధికారులు,ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా పారుతున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని,ఈనెల 6 తేదీ వరకు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో చెరువులు,కుంటల వద్దకు ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలో ఈత కొట్టవద్దన్నారు.జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాకాలం వరదల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు,సిబ్బంది షిఫ్టులవారిగా అందుబాటులో ఉంటూ వర్షానికి,జలమయమయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి,పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 7న చంద్రగ్రహణం

**కాళేశ్వరం ఆలయం ముసివేత.**



**కాళేశ్వరం, సెప్టెంబర్ 1.ప్రజాజ్యోతి,** ఈనెల 7న ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారి ఆలయం మూసి వేస్తున్నట్లు ఆలయ ఈవో మహేష్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆదివారం ఉదయం 12గంటలకు ద్వారాబంధనం చేసి మరుసటి సోమవారం రోజున ఆలయం లో సంప్రోక్షణ, శుద్ధి పూజాకార్యక్రమాల అనంతరం ఉదయం 7:30లకు స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతిస్తున్నట్లు ఈవో తెలిపారు.

## నేడు వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జిల్లాకి రాక

### మంత్రి చేతుల మీదుగా సిటీ స్కాన్ ప్రారంభోత్సవం

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు మెరుగైన వైద్య చికిత్స అందించే క్రమంలో ఉచితంగా సిటీ స్కాన్ సేవలు కూడా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నేటి నుండి అందుబాటులోకి రానున్నాయి. ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమం శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదగా నేడు సాయంత్రం 4.30 గంటలకు సిటీ స్కాన్ ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి దగ్గరుండి పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలను చేశారు. సిటీ స్కాన్ ప్రారంభోత్సవం సజావుగా జరగాలని, ఆసుపత్రి పరిసరాలు కూడా పరిశుభ్రంగా, దీనితో పాటు ఎప్పటిలాగే శానిటేషన్ నిర్వహణ సరిగ్గా ఉండాలన్నారు. వివిధ విభాగాల సిబ్బందికి విధులను కేటాయించి సిటీ స్కాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ గోపీరామ్, సూపరింటెండెంట్ జిల్లా వైద్య శాఖ అధికారి, వివిధ విభాగాలకు చెందిన డాక్టర్ లు పాల్గొన్నారు.



## శిక్షణ పూర్తిచేసుకున్న 48 మంది సర్వేయర్లకు ధ్రువీకరణ పత్రాల అందజేత



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** సర్వేయర్ గా శిక్షణ పొంది అర్హత సాధించిన సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్ లో ధ్రువీకరణ పత్రాలు అదనపు కలెక్టర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, సర్వే శాఖ ఎడి మన్యం కొండ, సర్వేయర్లు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలలో చల్లా శ్రీపాల్ రెడ్డి





**నెక్కొండ, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):** నెక్కొండ పట్టణం, నందమూరి నగర్ కాలనీలో న్యూ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగు తున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజలో న్యూ స్టార్స్ సభ్యుల ఆహ్వానం మేరకు చల్లా శ్రీపాల్ రెడ్డి, యువత యూత్ మిత్ర బృందం సభ్యులు పాల్గొని, గణనాథుని అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా చల్లా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, యువతలో భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. న్యూ స్టార్స్ యూత్ సభ్యులు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మాదాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి




**దేవరుప్పుల సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి):-** జనగామ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళాఉత్సవ్%-%2025 పోటీల్లో దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థి శ్రీమంతోజు శివ సాయి అద్భుత ప్రతిభ కనబరిచాడు. శిల్పకళ విభాగంలో తన సృజనాత్మకతను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఇది పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. విద్యార్థిని జిల్లా, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు హర్షధ్వానాలతో అభినందించారు. రాబోయే రోజుల్లో కృషి, పట్టుదల, ప్రతిభతో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు శివ సాయి కృషిని ప్రశంసిస్తూ.. రాష్ట్ర స్థాయిలోనూ విజయాన్ని సాధించి మాదాపురం పేరును నిలబెట్టాలన్నారు. కాగా గతంలో ఈ పాఠశాల నుండి ఐఐటీ బాసరతో పాటు పలు ఉన్నత పాఠశాలకు, కాలేజీలకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయుడు వి.రమేష్ అన్నారు. ఈ విద్యాసంవత్సరంలోను విద్యార్థులను ఉన్నత స్థాయికి పంపించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రమేష్ ధీమా వ్యక్తం చేశారు.

## భూపాలపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

### భక్తితో వేడుకున్న బార్ అసోసియేషన్ భక్తులు



**భూపాలపల్లి టౌన్,ప్రజాజ్యోతి,సెప్టెంబర్1 :** భూపాలపల్లి పట్టణ మండల కేంద్రంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజును పురస్కరించుకొని, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు ,సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు , ప్రిన్సిపల్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ , అడిషనల్ ప్రిన్సిపాల్ జడ్జి అఖిల హాజర్రై, స్వామి వారిని దర్శించుకుని పాలకాయ సమర్పించి అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ కాలనీవాసులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం చాలా గొప్పది అని అభినందించి అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని తెలిపారు. కార్యక్రమానికి ముందు ఆరవ రోజును పురస్కరించుకొని విగ్రహం ధాత మడిపెల్లి రాజయ్య,పుష్ప లీల దంపతులు,అన్న ధాత భూక్య రమేష్ నాయక్ తిరుమల దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలబోజుల శ్రీనివాస చారి,ప్రధాన కార్యదర్శి శ్రవణ్ రావు,జాయింట్ సెక్రటరీ సంగమ్ రవీందర్. స్పెషల్ పీపీ విష్ణువర్ధన్ రావు, మంథని అడిషనల్ పీపీ ఆకుల రాములు,బార్ అసోసియేషన్ న్యాయవాదులు అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం బార్ అసోసియేషన్ తరపున ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు విగ్రహాదాత మడిపల్లి రజనీకాంత్ అలాగే అన్నదాత భూక్య రమేష్ నాయక్ తిరుమల గారిని భూపాలపల్లి న్యాయమూర్తులు సత్కరించారు..

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన

### -బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు



**నల్లబెల్లి సెప్టెంబరు01( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఆదేశానుసారం ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు నల్లబెల్లి గ్రామానికి చెందిన తిరుణగిరి రంగన్న తల్లి నరసమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికిర 5 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే ఇటీవల మృతి చెందిన పోడిశెట్టి పైడిరాజు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన రాయరాకుల సంపత్. ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుమారులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీను. మాజీ సర్పంచ్ కొత్తపెల్లి కోటిలింగాచారి. మాజీ సర్పంచ్ గుండాల కుమారస్వామి.మాజీ ఎంపీటీసీ వీరస్వామి. మండల నాయకులు నరహరి. పోడేటి ప్రకాశం,పోతునూరు సుభాష్, గుమ్మడి వేణు,నాగేశ్వరరావు, నాగవెల్లి శ్రీనివాస్. మేడిపల్లి రాజు,హరీష్,సద్దాం,హైమద్ పిట్టల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా బుగులోని గుట్టలను అభివృద్ధి చేస్తా

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**కోటి 60 లక్షలతో బుగులోని జాతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 1:** రేగొండ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సోమవారం సాయంత్రం మండలంలోని తిరుమలగిరి శివారులోని బుగులోని గుట్టల వద్ద జాతర అభివృద్ధి పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జాతర అభివృద్ధి పనుల కోసం కోటి 60 లక్షల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న జాతర అభివృద్ధి కోసం ఫారెస్ట్ అధికారులను ఒప్పించి పనులు చేస్తున్నట్లు తెలిపారు.నాలుగు కోట్ల రూపాయల నిధులతో జగ్గయ్యపేట నుండి బుగులోని జాతర వరకు, నారాయణపురం నుండి,జూబ్లీ నగర్ నుండి జాతర వరకు బీటీ రోడ్లు నిర్మించేందుకు ఇప్పటికే శంకుస్థాపన చేశామని తెలిపారు,త్వరలోనే పనులు పూర్తి చేయిస్తానని అన్నారు.పాండవుల గుట్టలు,బుగులోని జాతర,కొడవటంచ (కోటంచ) లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు.ఇప్పటికే టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ఈ ప్రాంతానికి తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సహకారంతో ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కంజర్వేటర్



ప్రభాకర్,డీఎఫ్ఓ నవీన్ రెడ్డి,తాసిల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు,ఎంపీఓ రాంప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య,పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు,ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి,కోడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి,జిల్లా నాయకులు మోడమ్ ఉమేష్ గౌడ్, పున్నం రవి,పట్టెం శంకర్,కట్ల చిన్ని, నాయకులు గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్,పల్నాటి శ్రీనివాస్, ముడతనపల్లి శంకరయ్య, వావిలాల రమేష్,మేకల బిక్షపతి, బొజ్జం రవి,ఏనుగు రవీందర్ రెడ్డి, అధిక సంఖ్య లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమం

**విచ్చేసిన డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి గణపతి ఆలయం వద్ద శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు. అన్నదాతలు పోకల నర్సింహులు, బాల లక్ష్మి కుమారుడు వినయ్ కుమార్, కల్పన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నదని , గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మిగణపతి ఉత్సవ కమిటీ సభ్యులు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేర్లోజు నవీన్ కుమార్, దుబాయ్ శీను. గట్టు



దామోదర్,గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్. లింగమూర్తి , సంతోష్, శంకర్ ప్రసాద్. బాబురావు, సత్తయ్య, గోగికర్ శివాజీ , సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

# ఉమ్మడి రేగొండ మండలంలో యూరియా కోసం రైతుల ఎదురుచూపులు



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 1:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వద్ద యూరియా కోసం ఉమ్మడి రేగొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఉదయం నుంచి వర్షాన్ని కూడా లెక్క చేయకుండా క్యూలైన్లలో నిలుచున్నారు. పోలీసుల సహకారంతో నిర్వాహకులు ఒక్క రైతుకు ఒక్క బస్తా యూరియా చొప్పున పంపిణీ చేశారు.పలువురు రైతులు మాట్లాడుతూ యూరియా బస్తాల కోసం గత నాలుగు రోజులుగా తిరుగుతున్నామని,రైతుకు కనీసం మూడు బస్తాలైన పంపిణీ చేయాలని తమ ఆవేదనను పత్రిక విలేకరులతో పంచుకున్నారు. జిల్లాలో అతిపెద్ద మండలం అయినా ఉమ్మడి రేగొండ మండలానికి అధిక సంఖ్యలో యూరియా బస్తాలు కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులకు రైతులు విన్నవించుకున్నారు.గత ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియానూ అందించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల కనీస అవగాహన లేకపోవడం బాధాకరం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు కావలసిన యూరియా నూ వెంటనే అందించి తమ పంటలను కాపాడలని రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

# హైదరాబాద్ ధర్నాకు వెళుతున్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేసిన ఎల్కతుర్తి పోలీసులు




**ఎల్కతుర్తి సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి పి హెచ్ సి హాస్పిటల్లో పనిచేస్తున్న ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసిన ఎల్కతుర్తి పోలీసులు ఆశా వర్కర్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చుతానన్న కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు అవుతున్న ఎలాంటి హామీ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వము మాతో ఎట్టి చాకిరి చేసుకుంటుందని ఆశ వర్కర్ అధ్యక్షురాలు బి సునీత అన్నారు సోమవారము హైదరాబాదులో ధర్నా ఉన్నందున వెళ్తున్న సమయంలో ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు అని అన్నారు ప్రభుత్వం వెంటనే మా న్యాయమైన డిమాండ్ నెరవేర్చకపోతే మున్ముందు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జె శ్రీలత, జె రమ, జె రాధిక,ఎస్ నర్మద,కే నీరజ, జి శారద,ఎం స్వరూప, పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది మహిళా ఆత్మహత్య

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వంగర గ్రామంలో చోటుచేసుకుంది .మండలం వంగర గ్రామానికి చెందిన దాడి లక్ష్మి (65) దుర్మరణం పాలయ్యారు. వృద్ధాప్యంలో భర్త భూమయ్యతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఆమె, కొన్నేళ్ల క్రితం ఇద్దరు కుమారులు మృతిచెందడంతో తీవ్ర మనస్తాపంలో ఉండేది. భవిష్యత్తులో తమ బాగోగులు ఎవరు చూసుకుంటారు అన్న ఆందోళనతో తరచూ భర్తతో తన బాధను పంచుకునేదని గ్రామస్తులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లిన లక్ష్మి, తిరిగి రాకపోవడంతో కోడలు కోమల, మనుమడు రాజకుమార్ తో కలిసి గ్రామ పరిసరాల్లో వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు. కాగా, సోమవారం మధ్యాహ్నం ఊరు చివర బావిలో ఆమె మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న వంగర ఎస్సై దివ్య సంఘటనా స్థలానికి చేరుకొని, పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని తరలించారు. గ్రామంలో ఈ ఘటన దుఃఖాన్ని కలిగించింది.



# మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఆందోళన

**వినతి పత్రం సమర్పించిన స్కూల్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది**

**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** టీజీ మోడల్ స్కూల్‌లలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఫిజికల్ డైరెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీస్ సబార్డినేట్, వాచ్‌మన్ వంటి హోదాలలో పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు కష్టాల్లో కూరుకుపోయాయి. ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎటువంటి స్పందన లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముల్కనూర్ మోడల్ స్కూల్ సిబ్బంది ప్రిన్సిపల్ రెహమాన్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. వేతనాలు అందకపోవడం వల్ల కుటుంబాలను పోషించుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్న సిబ్బంది, తక్షణమే పెండింగ్ వేతనాలు విడుదల చేయకపోతే విధులకు హాజరుకావడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు.



# రాష్ట్రస్థాయి కళా ఉత్సవాలకు ఎంపికైన కొడకండ్ల గురుకుల విద్యార్థులు



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లాస్థాయిలో విద్యాశాఖ వారు సోమవారం నిర్వహించిన కళా ఉత్సవాల్లో కొడకండ్ల టీ.జి.ఆర్.ఎస్ పాఠశాల, కళాశాల గురుకుల విద్యార్థులు గ్రూప్ డాన్స్, టూ – డీ ఆర్ట్ రెండు విభాగాల్లో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విభాగం లో జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయుల ను ప్రత్యేకంగా అభినందించారు.

# యూరియా అందుబాటులో ఉండే విధంగా మూడు కేంద్రాల్లో నిల్వలు కల్పించ బడినవి

**-గ్రామాల వారీగా కేటాయించిన కేంద్రాల నుండి మాత్రమే యూరియా పొందాలి**

**-కొడకండ్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి**

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి) :** రైతులకు యూరియా అందుబాటులో ఉండే విధంగా మూడు కేంద్రాల్లో నిల్వలు కల్పించబడినవని, గ్రామాల వారీగా కేటాయించిన కేంద్రాల నుండి మాత్రమే యూరియా పొందాలని కొడకండ్ల మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి కోడకండ్ల మండల రైతులకు సోమవారం తెలియజేశారు. ఎఫ్ ఎస్ సి ఎస్ కోడకండ్లలో 15 మెట్రిక్ టన్నులు యూరియా ఉందని కోడకండ్ల, మొండ్రాయి, నర్సింగాపురం రైతులకు, వ్యవసాయ విస్తరణ అధికారి నవ్య టోకెన్లు జారీ చేస్తారని తెలిపారు. హెచ్.ఏ.సి.ఏ. ఎఫ్.ఎస్.సి కోడకండ్లలో 10 మెట్రిక్ టన్నులు యూరియా ఉందని ఎడునూతల, రంగాపురం, రేగుల రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి సరిత టోకెన్లు జారీ చేస్తారని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్స్ 15 మెట్రిక్ టన్నులు ఉందని, పాఖాల, రామవరం, లక్ష్మక్కపల్లి రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక టోకెన్లు జారీ చేస్తారని తెలిపారు. రైతులు తమకు కేటాయించిన కేంద్రం వద్దకు వెళ్లి, సంబంధిత విస్తరణ అధికారుల నుండి టోకెన్లు పొందిన తరువాత యూరియా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయ్ రెడ్డి తెలిపారు.

# వినాయక విగ్రహాల నిమజ్జన తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-01:** వినాయక విగ్రహాల నిమజ్జన తరలింపు సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మద్య నిషేధం కట్టు దిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రేయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈత గాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్టు వివరాలు తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలని అన్నారు.డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ,నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు.నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు.

# లండన్‌లో తెలుగు విద్యార్థుల వినాయక నిమజ్జనం



**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):** గణపతి నవరాత్రుల సందర్భంగా లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు గత ఆరు రోజులు గణపతికి పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. సోమవారం అన్న ప్రసాద వితరణ చేసిన అనంతరం గణపతిని ఊరేగింపుగా పాటలు పాడుతూ, భజన చేస్తూ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మంథనికి చెందిన కంది అక్షయ్ రెడ్డి, త్రినాధ్, ఆకాష్, చరణ్, కావేరి, సాయి, ప్రేమ్, శ్రీకాంత్, నవీన్ లు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద తనిఖీలు



**చొప్పదండి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంలోని గణేష్ మండపాల వద్ద సోమవారం జిల్లా బీడీ టీం ద్వారా పోలీసులు యాంటీ సబొటేజ్ తనిఖీలు నిర్వహించారు. మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తనిఖీలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. రాత్రులలో వాలంటీర్లు మండపాలలోనే నిద్రించాలని, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవా లని సూచించారు. కాగా చొప్పదండి పట్టణ పాత బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో కుంకుమ పూజ నిర్వహించారు. 50వ వార్షికోత్సవ సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# మండల స్థాయి క్రీడా టోర్నమెంట్ సెలెక్షన్లు

**ఇల్లందకుంట,సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి):**



ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సెప్టెంబర్ 2,3 తేదిలలో మండల స్థాయి క్రీడా టోర్నమెంట్, సెలెక్షన్స్ నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ , ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. ఖోఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు 14, 17 ఏళ్ల బాలబాలికల కోసం జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు..

# పాత ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి

**జమ్మికుంట, సెప్టెంబర్ 01( ప్రజాజ్యోతి):**



సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి సిపిఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల పెన్షన్ విధానాన్ని కోల్పోతున్నామని నిరసిస్తూ విధులు సమయం పూర్తి అయ్యాక సోమవారం శాంతి యుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ వాణి, వార్డు ఆఫీసర్ లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ 2004 యాక్ట్ ప్రకారంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిస్ చేయడం వల్ల పెన్షన్ స్కీమ్ విధానాన్ని తాము కోల్పోతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని అమలు డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, శ్రీనివాస్, టీ పి బి ఓ దీపిక, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు పలువురు పాల్గొన్నారు.